# యోసేపు మరియు ఇతరులు విడుదల చేయగల దేవుని కృపను స్వీకరించారు

పిల్లలకు బోధించేవారు G3b పాఠం చదవాలి.

**ప్రార్థన :** పరలోకమందున్న మా తండ్రి, అనంతమైన నీ కృపా ప్రవాహాన్ని ఆటంకపరిచే మానవ ఆచారాలను, సంప్రదాయాలను మరియు మనుషులను ఎదిరించి నిలిచిన యేసు, పేతురు మరియు పౌలువలె మేము కూడా స్థిరంగా నిలబడడానికి సహాయం చేయండి.

**1. మన దేవుని ఉచిత కృపను పొందడానికి మీ మనసును దేవుని వాక్యంతో సిద్ధపర్చుకొండి :**

| నూతన నిబంధన బోధించే విషయం | మతాచారం బోధించే విషయం |
|---|---|
| అనర్హులైన పాపులు యేసు నందు విశ్వాసముంచినప్పుడు, దేవుడు ఉచితంగా దయచేసే పాపక్షమాపణ మరియు నిత్యజీవమనే బహు మానమే "కృప" రోమా 5:8–21 లో చూడండి. | ఒకవేళ కృప ఉచితంగా లభిస్తే తాము తమ కిష్టమైనది ఏదైనా చేయవచ్చని క్రైస్తవులనుకొంటారు. క్షమాపణ దొరుకుతుందన్న ధీమాతో పాపం చేస్తూనే ఉంటారు. ఇది ఎంత వరకు సత్యమో రోమా6:1–14లో చూడండి. |
| దేవుని మంచితనం పాపులు పశ్చాత్తాపపడేలా చేస్తుంది రోమా 2:4. ''కృప'' విశ్వాసులను ఏంచేసేలా పురికొల్పుతుందో తీతు 2:11–15లో చూడండి. | మత నాయకులు కచ్చితమైన నియమాలు రూపొందించి క్రమశిక్షణ ఉండేలా చూడాలి. బైబిల్ మాత్రమే కాకుండా మానవ ఆచారాలను కూడా ఉపయోగించి సంఘాలను పరిపాలించాలి. |
| విశ్వాసం ద్వారా లభించే కృపవల్లనే రక్షణ కలుగుతుంది. రక్షణ పొందడంవల్ల మనం మంచి పనులు చేస్తామా లేక మన మంచి పనులు రక్షణకు దారి తీస్తాయా ఎఫెసి 2:8–10లో చూడండి. | రక్షణ పొందాలంటే మంచి పనులు చేయాలి. నేనిచ్చే జాబితాలోని నిషేధించబడిన పనులలో ఏ ఒక్కటి చేసినా నీవు రక్షించబడవు. |

ఆదికాండం 37 మరియు 39–45 అధ్యయాలలో యోసేపు కథను చదవండి. తనపట్ల పాపం చేసిన వారిని క్రీస్తు ఏ విధంగా క్షమిస్తాడో తెలిపే ఉదాహరణ మనకు దానిలో కనిపిస్తుంది. యోసేపు చాలా విషయాలలో యేసును పోలిన వాడు. అవి :

అతని తండ్రి అతన్ని అమితంగా ప్రేమించాడు.

అతని సోదరులు అతన్ని తిరస్కరించి అమ్మివేశారు.

అతడు అన్యాయంగా శిక్షించబడ్డాడు.

అతడు ఉన్నతమైన స్థానానికి హెచ్చించబడ్డాడు.

తనకు హానిచేసిన వారిని అతడు క్షమించాడు.

అతడు తన సోదరుల కొరకు విజ్ఞాపన చేశాడు.

అతడు ఒక పెద్ద విందులో తన్నుతాను తన సోదరులకు బయలుపర్చుకొన్నాడు. (మనం కూడా ఒక గొప్ప విందులో యేసును ముఖాముఖిగా చూస్తాం) ప్రకటన 19:6–9, 1 యోహాను 3:2) వారు నివసించడానికి ఒక మంచి ప్రదేశాన్ని అతడు వారికిచ్చాడు.

**2. మీ జతపనివారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలు తయారు చేసుకొండి.**

మతాచారాలకు సంప్రదాయాలకు బానిసలైపోయిన విశ్వాసులను, కాపరులను దర్శించండి. కృప అంటే ఏమిటో వారికి వివరించండి.

**3. ఆరాధన సమయం కొరకు మీ జతపనివారితో కలిసి కార్యక్రమాన్ని రూపొందించండి :** (అవసరాలకు తగిన అంశాలను ఎన్నుకొండి.)

యోసేపు కథ చెప్పండి మరియు యేసు యొక్క కృపకు ఉదాహరణగా అతని జీవితాన్ని ఎందుకు తీసుకోవచ్చో వివిధ కారణాలు వివరించండి.

మతాచారాల నుండి “ఏడు స్వాతంత్ర్యాలు” ఏవో వివరించండి. ఆరోగ్యకరమైన సంఘ వాతావరణానికి మరియు క్రీస్తును గూర్చిన సువార్త విరివిగా వ్యాపించడానికి మనం ఈ స్వాతంత్ర్యాలను తప్పక అనుభవించాలి.

- “మిస్టర్ సంప్రదాయం” అని ఒక కాగితంపై వ్రాసి ఎవరినైనా అది ధరించి ఆ పాత్రలా నటించమని కోరండి.
- “మిస్టర్ సంప్రదాయం” అంటే మానవుడేర్పరచిన కట్టడలకు ఆచారాలకు ప్రాధాన్యతనిచ్చి వాటిని కచ్చితంగా ఆచరించేవాడని వివరించండి. అలాంటివారు అంతటా ఉంటారు. మీరు ఆ స్వాతంత్ర్యం గూర్చి చదవగానే మిస్టర్ సంప్రదాయం మీతో వాదిస్తాడు. అతని పొరపాట్లను సరిదిద్దమని సభికులను కోరండి.

1. **యేసు చెప్పిన విషయాలన్నింటినీ అతని అపొస్తలులు ఆచరించే వాటినీ చేయగల స్వాతంత్ర్యం.** విశ్వాసులకు ఉచిత కృప మరియు, పాపక్షమాపణను గూర్చిన నిశ్చయత కలిగించడం, మనుషులు కావాలని చెప్పే అర్హతలతో నిమిత్తం లేకుండా వారికి బాప్తీస్మమివ్వడం, విశ్వాసులు ఎక్కడ కూడుకున్నా ప్రభురాత్రి భోజనం ఆచరించడం, యేసు చెప్పిన వాటిలో ముఖ్యమైన విషయాలు.

**మిస్టర్ సంప్రదాయం** ఇలా వాదిస్తాడు. “కేవలం అభిషేకించబడిన కాపరులు మాత్రమే బాప్తీస్మమివ్వాలి, ప్రభురాత్రి భోజనం అందించాలి. బాప్తీస్మం తీసుకొనేవారు తాము పరిశుద్ధులమని ఋజువు చేయడానికి నీటిమీద నడవాలి”.

మిస్టర్ సంప్రదాయం చెప్పిన పై మాటలను, సరిదిద్దమన విశ్వాసులకు చెప్పండి. మనుషులకు లోబడడానికి ముందు మనం యేసుకు లోబడాలని వివరించండి.

- అపొస్తలుల కార్యములు 2:35-47లో పేర్కొనబడిన ఆది విశ్వాసులు ప్రారంభం నుండే యేసుకులోబడ్డారు.
- అ॥కా॥ 2వ అధ్యాయంలో కనబడే 3000 మంది విశ్వాసులు లోబడిన యేసు ఆజ్ఞలను 7 ఆజ్ఞలుగా వర్గీకరించవచ్చు.
- వారు పశ్చాత్తాపపడి పరిశుద్ధాత్మను పొందారు. బాప్తీస్మం తీసుకొన్నారు. ప్రభురాత్రి భోజనంలో పాలుపుచ్చుకొన్నారు, ఒకరినొకరు ప్రేమించుకొన్నారు, ప్రార్థించారు ఇచ్చారు మరియు శిష్యులను తయారు చేశారు.
- మత్తయి 28:18-20లో యేసు ఏమి చెప్పాడో అడగండి. ఆ మాటలే ఆయన ఆజ్ఞలను మానవనియమాలన్నింటిపైన ఉంచాయి.

2. **దేవున్ని వెదికే వారి ఇళ్ళకు వెళ్ళి సువార్తనందించి వారి ఇళ్ళలో క్రొత్త సంఘాలను వెంటనే ప్రారంభించి వారి కుటుంబాల మధ్య వారి సంస్కృతిలో సేవచేయడానికి స్వాతంత్ర్యం.**

- **మిస్టర్ సంప్రదాయం** దానికి ఒప్పుకోడు. “నూతన విశ్వాసులను వెంటనే వారి స్నేహితుల యొక్క చెడు ప్రభావం నుండి వెంటనే వేరుచేయాలి. ఒక సంఘం మరొక సంఘాన్ని స్థాపించాలంటే ముందు అది ఎన్నో ఏళ్ళు స్థిరంగా ఉండి పరిణితి చెందిన సంఘమై ఉండాలి. మా ప్రాంతీయ కార్యాలయం నుండి అనుమతి పొందాలి. అంతే కాదు, క్రొత్తగా నియమించబోయే పాస్టరుగారికి జీతమివ్వాలంటే సంఘంలో తగినంత మంది సభ్యులు కూడా ఉండాలి.”
- మిస్టర్ సంప్రదాయం గారు చెప్పిన ఈ మాటలలో తప్పు సరిదిద్దమని విశ్వాసులను అడగండి. తర్వాత మనం కుటుంబాలుగా, కుటుంబాలలో పనిచేయాలని చెప్పండి. యేసు మరియు అపొస్తలులు తరచుగా గృహాలను దర్శించి, వారితో కలిసి భోజనం చేసేవారు. వారు దేవున్ని వెదికే వారి కుటుంబాలను, స్నేహితులను వెంటనే కలుసుకొనే వారు. వారు వెళ్ళిన చోట సంఘం స్థాపించడానికి భవనాలున్నాయా లేదా అని గానీ వారు కాపరికి జీతం ఇవ్వగలుగుతారా? ఎంతివ్వగలుగుతారు? అని గాని చూడకుండా క్రొత్త సంఘాలు ప్రారంభించేవారు.

3. **ఒకరితో ఒకరు స్వేచ్ఛగా మాట్లాడుకోగలిగినంత చిన్న గుంపులుగా ఏర్పడి ఒకరికొకరు సేవచేసే స్వాతంత్ర్యం.** (1 కొరింథి. 14:24-26)

- **మిస్టర్ సంప్రదాయం** ఇలా అంటాడు. “మనం ప్రతిదీ హుందాగా ఒక పద్ధతి ప్రకారం చేయాలి. ఆ పద్ధతేమిటంటే ఎలా చేయమని నేను చెప్తానో అదే! బాగా చదువుకున్న దైవ సేవకులు మాత్రమే బహిరంగ సభలలో మాట్లాడాలి.

- మిస్టర్ సంప్రదాయం మాట్లాడిన దానిలో తప్పును సరిదిద్దమని విశ్వాసులకు చెప్పండి, ఆ తర్వాత, దేవుడు మనకిచ్చిన భిన్నమైన ఆత్మీయ వరాలతో, సామర్థ్యాలతో ఒకరికొకరం సేవచేయాలని ఆజ్ఞాపిస్తున్నాడని చెప్పండి. మనందరికీ మాట్లాడే స్వేచ్ఛ ఉండాలి చిన్న చిన్న గుంపులుగా ఉంటే ప్రతి ఒక్కరు మాట్లాడగలుగుతారు.

**4. దేవుడు నిర్దేశించిన లక్షణాలున్న నాయకులను ఎన్నుకొనే స్వేచ్ఛ, వారికి జీతం ఇవ్వవచ్చు లేదా ఇవ్వకపోవచ్చు.**

- **మిస్టర్ సంప్రదాయం** ఇలా వాదిస్తాడు. మా సంఘంలో పనిచేసే కాపరులు ముందుగా అభిషేకం పొందాలి. వారు సంఘ కాపరిగా ఉండాలంటే ముందుగా వారు విద్యార్హతలతోపాటు మొత్తం 734 అంశాలలో అర్హత పొంది ఉండాలని మా నియమావళి చెప్తుంది.
- పై మాటలెంత వరకు సబబో విశ్వాసులను అడగండి, వాటిలో తప్పును సరిదిద్దమనండి. ఆ తర్వాత, పౌలు క్రొత్త సంఘాలలో నాయకులను నియమించి వారికి శిక్షణ నిచ్చాడని చెప్పండి. (అ॥కా॥ 14:23) అదే విధంగా చేయమని అతడు తీతుకు కూడా చెప్పాడు. తీతు. 1:5-9.

**5. పాత సంఘాల పద్ధతులను పాటించకుండా నూతన విధానాలలో పనిచేసే స్వాతంత్ర్యం.**

- **మిస్టర్ సంప్రదాయం** దానికి ఒప్పుకోడు. అతడిలా అంటాడు. "మనందరం ఒకే రకమైన పద్ధతులను పాటించాలి అవి కూడా మన సంప్రదాయం ఒప్పుకొనే పద్ధతులు. అంటే నేను చెప్పే పద్ధతులు. ఒకే రకమైన పద్ధతులు ఒకే ఆచారాలు పాటించినప్పుడే మనం క్రీస్తులో ఐక్యతను సాధించగలుగుతాం. మనందరం దేవుని వాక్యాన్ని ఒకే రకంగా బోధించాలి వేదికమీద చేసే ప్రసంగాలు అత్యుత్తమమైనవిగానూ, నాణ్యమైనవిగానూ ఉండాలని దేవుడు కోరుతున్నాడు."
- మిస్టర్ సంప్రదాయం మాటలలోని తప్పును సరిదిద్దమని విశ్వాసులను కోరండి. ఆ తర్వాత, యేసు మరియు అపొస్తలులు చేసినట్టుగా సంఘంలోని సభ్యుల సంఖ్య, వారి పరిణితి మరియు స్థానిక ఆచారాలకు తగిన బోధనా పద్ధతిని అవలంభించ వచ్చని చెప్పండి.

**6. కాపరులకు శిక్షణ నిచ్చేవారు క్రొత్త సంఘాల అవసరాలకు తగిన విధంగా స్పందించే స్వాతంత్ర్యం.**

- జ్ఞానంగల బోధకులు పాత మరియు క్రొత్త విషయాలు రెండింటినీ వివరిస్తారని యేసు చెప్పాడు. మత్తయి 13:52. క్రొత్త నాయకులకు మనం విభిన్నమైన బోధనాంశాలను బోధనా పద్ధతులను నేర్పిస్తే, వారు తమ సంఘానికి తగిన అధ్యయనాలను ఎన్నుకొంటారు.
- **మిస్టర్ సంప్రదాయం** ఈ విధంగా చెప్తాడు. "నా శిక్షణా కార్యక్రమంలో ప్రమాణ పాఠ్యాంశాలున్నాయి. ప్రతి విద్యార్థీ అవే అంశాలు నేర్చుకొంటాడు. ఒకే పాఠంతో ప్రారంభించి ఒకే విధానంలో శిక్షణ తీసుకొంటాడు. తాము నేర్చుకొన్న దానినంతటినీ భవిష్యత్తులో, అంటే తమ డిగ్రీ పూర్తిచేసి, అభిషేకం పొందిన తర్వాత ఉపయోగిస్తారు"
- మిస్టర్ సంప్రదాయం మాటలను సరిదిద్దమని విశ్వాసులను కోరండి. తర్వాత, తాను బోధిస్తున్న ప్రజల అవసరాలు మరియు ఆ సమయ సందర్భాలకు తగినట్టుగా యేసు బోధించాడని చెప్పండి. క్రేతులోని క్రొత్త సంఘాలలో ఏ లోపాలున్నాయో, సభ్యుల అవసరాలేమిటో గమనించి తగినట్టుగా బోధించమని పౌలు తీతుకు చెప్పాడు. క్రొత్త సంఘాలకు తరచుగా వేరువేరు అవసరాలుంటాయి.

**7. ఒక్కొక్క ప్రాంతానికి తీతు వంటి నిర్వాహకులను నియమించే స్వాతంత్ర్యం. పౌలు తీతుకు ఉపదేశించినట్టుగా వారు క్రొత్త సంఘాలను పర్యవేక్షించి, కాపరులకు శిక్షణనిస్తారు. తీతు 1:5.**

- **మిస్టర్ సంప్రదాయం** ఇలా వాదిస్తాడు. "క్రొత్త సంఘాలు తమను తాము పర్యవేక్షించుకోవాలి. సంఘ నిర్వహణ బాధ్యతలు తామే వహించాలి. బిషప్‌గారు మాత్రం వారిని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి దర్శించాలి. క్రొత్త

సంఘాలను పర్యవేక్షించవల్సిన అవసరం వస్తే నేనే ఆపని చేస్తాను."

- మిస్టర్ సంప్రదాయం మాటలను సరిదిద్దమని విశ్వాసులను కోరండి. క్రొత్త సంఘాలు, క్రొత్తగా జన్మించిన చిన్న బిడ్డలకు, పాత సంఘముల మరియు నాయకుల యొక్క సహాయావసరములు వుండును. ప్రతి సంఘమునకు కాపరులైన పెద్దలను ఏర్పరచి, వారేమి లోటు కరలిగి యున్నారో వాటిని నిర్వహించుటకు పౌలు తీతును క్రేతులో వదిలి పెట్టెను.

"వ్యర్థుడైన కుమారుడు" నాటిక ప్రదర్శించమని పిల్లలను అడగండి. వారు పద్యము కలిగియుండవచ్చును మరియు నాటికను గురించిన ప్రశ్నలు పెద్దవారిని అడగవచ్చు. జక్కయ్య యొక్క కథలు చెప్పమని లేదా నాటిక వేయమని లేదా రెండు చేయమని సహాయకులను అడగండి. లూకా 19:1–10, మరియు పాపియైన స్త్రీ , లూకా 7;36–50. కథ చెప్పిన తరువాత క్రీస్తు కృప ఎలా చూపించబడుచున్నదో ప్రజలను అడగండి. దేవుని క్షమించు కృప ఎలా పొందినారో సాక్ష్యములు చెప్పమని విశ్వాసులను అడగండి.

యోహాను 1:14 **కంఠస్థము చేయవలెను.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net